
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 22 ఏప్రిల్ 2026



# కేతిరెడ్డి ఫిర్యాదు రాజకీయ స్టంట్ మాత్రమే -- బీజేపీ ఘాటు కౌంటర్!

- ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో వైస్సార్సీపీ ఆరోపణలకు బీజేపీ కౌంటర్
- రైతుల పేరుతో డ్రామా... వాస్తవాలు బయటపెడతాం-- బీజేపీ హెచ్చరిక
- అవినీతి చరిత్ర ఉన్నవారే ఆరోపణలు చేయడం హాస్యాస్పదం
- నిజాలను మర్చిపోయి ఆరోపణలు చేయడం తగదు
- కేతిరెడ్డి వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- ఆరోపణలు నిరూపించండి... లేదంటే క్షమాపణ చెప్పండి
- నిజాలు బయటపెడతాం -- కేతిరెడ్డికి బహిరంగ సవాల్
- రైతుల జోలికి వస్తే ఊరుకోము -- బీజేపీ నాయకులు హెచ్చరిక
- అవినీతి బయటపెడతాం... ఎవరైనా వదలము -- బీజేపీ నాయకులు
- ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు -- బీజేపీ నాయకులు



ధర్మవరం, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గానికి చెందిన వైస్సార్సీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి సోమవారం రోజున శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ కార్యక్రమంలో సమర్పించిన ఫిర్యాదుపై, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ మండల ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ధర్మవరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు చంద్ర మరియు ఇతర నాయకులు మీడియాతో మాట్లాడారు.

ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ.... కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి చేసిన ఫిర్యాదు పూర్తిగా రాజకీయ ప్రేరిత చర్య మాత్రమేనని పేర్కొన్నారు. రైతుల సమస్యల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. రైతులకు ఎకరాకు రూ.16,000 చొప్పున నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్న సబ్సిడీని కూడా అడ్డుకునే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ సాయం నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్లే పారదర్శక విధానం ద్వారా అందుతున్నదని స్పష్టం చేశారు. ముదిగుబ్బ మండలంలో హార్టికల్చర్ పథకాల కింద రైతులకు సమానంగా లబ్ధి చేకూర్చాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముదిగుబ్బ మండలంలో వైసీపీ పార్టీకి చెందిన వారికే నష్టపరిహారం అందింది దాన్ని కూడా అందకుండా చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికే దక్కుతుంది, రాజకీయ పార్టీలు, వ్యక్తులు అనే తేడా లేకుండా నిజమైన రైతులందరికీ లబ్ధి అందుతుందని పేర్కొన్నారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, చనిపోయిన వ్యక్తుల పేర్లతో పనులు చూపించి నిధుల దుర్వినియోగం జరిగిన విషయాలు వెలుగులోకి వచ్చాయని గుర్తుచేశారు. ఈ అంశాలపై త్వరలోనే సమగ్ర విచారణ కోరనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, గతంలో సీపీఆర్ (జూ=) పథకాల కింద జరిగిన అవకతవకలు, భూ కబ్జాలు, నకిలీ లబ్ధిదారుల వ్యవహారాలపై పూర్తి వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు వెల్లడించారు. రైతుల పక్షాన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని, ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠినంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.

ధర్మవరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు చంద్ర మాట్లాడుతూ.... కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి గారు చేసిన ఫిర్యాదు పూర్తిగా రాజకీయ స్టంట్ మాత్రమేనని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ముదిగుబ్బ పర్యటనలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజాదరణ పొందుతున్న సమయంలో, దాన్ని చూసి భయపడి కేతిరెడ్డి గారు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని విమర్శించారు. గతంలో 2019--2024 వైస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, చనిపోయిన వ్యక్తుల పేర్లతో కూడా బిల్లులు వేసిన ఘటనలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. అలాగే కేతిరెడ్డి సొసైటీ భూముల గురించి రేగాటి పల్లి సొసైటీ భూములు గురించి కూడా ఫిర్యాదు చేసి ఉంటే బాగుండేది, కానీ కేతిరెడ్డి అవిశాలపైన మాట్లాడడు ఎందుకంటే ఆయన అధికారంలో ఉన్నప్పుడు చిగిచెర్ల, రేగాటపల్లి సొసైటీ భూములకు సంబంధించి బినామీల కబ్జాకోర్ ఈ కేటు రెడ్డి(కేతిరెడ్డి). అదేవిధంగా భూ కబ్జాలు, రికార్డుల తారుమారులు, కాంట్రాక్టర్ల బిల్లుల విషయంలో అవినీతి వంటి అనేక అంశాలు కేతిరెడ్డి పాలనలో జరిగాయని ఆరోపించారు. 2005లో జరిగిన పరిటాల రవీంద్ర హత్య ఘటన తరువాత ఎంఆర్వో కార్యాలయంలో రికార్డులు నాశనం అయిన విషయాన్ని ఇప్పుడే ప్రస్తావించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని ప్రశ్నించారు. ముదిగుబ్బ మండలంలో రైతులకు అందుతున్న పథకాల విషయంలో ఎలాంటి వివక్ష లేదని, ప్రతి రైతుకూ సమాన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి గారికి బహిరంగ సవాల్ విసురుతూ, భూ వ్యవహారాలపై ఆరోపణలు నిరూపించాలని, లేదంటే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు స్పష్టం చేసినది ఏమిటంటే, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ధర్మవరం నియోజకవర్గంలో పారదర్శకంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, గతంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు జింక చంద్ర, బత్తలపల్లి మండలబీజేపీ అధ్యక్షులు భాస్కర్, పోతుకుంట రాజు, నారా కొండయ్య చౌదరి, భక్తవత్సలం నాయుడు, 8వ వార్డు బిజెపి నాయకులు జూటూరు వెంకటేష్, రమేష్, నబీరసూల్, గొట్లూరు అనిల్, వెంకటేశ్వర్లు చౌదరి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడిగేది ఎవరు.. అంతా నా ఇష్టం,ఎంపీడీవో నిర్వాకం

- ఎలాంటి అనుమతి పొందకుండా చెట్ల తొలగింపు
- ఫారెస్ట్ అనుమతి పొందని ఎంపీడీవో
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఫారెస్ట్ అధికారిని

కూడేరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అధికారి ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్నా వ్యవహారం ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఒక ప్రభుత్వ కార్యాలయం కాంపౌండ్ వాల్ లో ఉన్నటువంటి ఎన్నో ఏళ్ళగా పెరిగిన చెట్లను యదేచ్ఛగా కోసి (టింబర్) డిపోలకు తరలించి విక్రయించే వింత కార్యక్రమం చేపట్టారు. అయితే మండలంలో ఏవైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే మొట్టమొదటగా పరిపాలన విభాగంలో విద్యుత్ శాఖ, ఫారెస్ట్ శాఖ, ఆర్ అండ్ బి, రెవెన్యూ తదితర డిపార్ట్మెంట్ల సమన్వయంతో పర్మిషన్ల పొంది ప్రయో ప్రయోజనాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. అలాంటిది మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో మాత్రం) అడిగేదే ఎవర్రా...? అంత మా ఇష్టం అన్నట్టుగా వ్యవహరిస్తూ పర్యావరణాన్ని దెబ్బ తీస్తూ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్నటువంటి చెట్లను గతంలోను తొలగించారు. ఇప్పుడు కూడా తొలగించారు. పబ్లిక్ కు సంబంధించి అడ్డంగా ఉన్నటువంటి చెట్లను తొలగించాలంటే మొట్ట మొదటిసారిగా ఫారెస్ట్ బీట్ అధికారులను లేదా ఫారెస్ట్ అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. అలాంటి అనుమతులు ఏవి లేకుండా ఎంపీడీవో కార్యాలయానికి అనుకొని ఉన్నటువంటి వెలుగు ఆఫీస్ కాంపౌండ్ వాల్ లో ఉన్నటువంటి చెట్లను తొలగించడంతో వెంటనే సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారిని కూడేరు మండల కేంద్రంలోని చెట్లను తొలగించిన స్థలానికి చేరుకొని ఎవరు అనుమతితో తొలగించారు, ఎందుకు తొలగించారనే వాటిపై ఆరా తీశారు.మండల కేంద్రంలోని చెట్లను తొలగించడానికి సిఫార్సు చేసిన (ఆదేశించిన) ఎంపీడీవో మరియు చెట్లను తొలగించిన వ్యాపారుల పై కూడేరు రేంజ్ ఫారెస్ట్ బీట్ అధికారిని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. చెట్లను తొలగించడానికి కారకులైన వారు జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయానికి వచ్చి సంజాయిషీ ఇవ్వాలని ఫారెస్ట్ బీట్ అధికారిని కోరినట్లు తెలుస్తోంది



## కురుకుంటా గ్రామా సర్వే మదన్ పైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. బి సి అర్ దాస్

అనంతపురం, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో 2010లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు 302 పట్టాలు ఇచ్చిన గౌ"పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి కాలనీలో కొలతలు వేయడానికి గౌ"జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు మేరకు గౌ" ఆర్డీవో మాలోల్లా మరియు గౌ"ఎమ్మార్వో మోహన్ కుమార్ కురుకుంట గ్రామ సచివాలయ సర్వేయర్ మదన్ గారిని పంపించారు . అయితే మదన్ గారు దళితులకు క్రింది విధంగా అన్యాయం చేసినందుకు వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని గౌ"రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జావహార్ గారికి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ మహిళ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు నాగమ్మ ,పద్మావతి గారు మరియు కమిటీ వారు .

అయితే సర్వేయర్ మదన్ గారు మాకు పట్టాలు ఇచ్చిన సర్వే నంబర్ 41/1 లో చూపించకుండా మొదట తప్పుడు రోడ్డు చూపించి మా స్థలానికి మాకు వ్యతిరేకులైన ఓ. సి.లను వెంటపెట్టుకొని వచ్చి వెళ్ళిపోయాడు. మేము రోడ్డు పని మొదలుపెట్టి గౌ"ఎమ్మార్వో మోహన్ కుమార్ గారిని పర్మిషన్ అడిగితే పని చేయించుకోండి అని ఆయన పర్మిషన్ తీసుకున్న తర్వాతనే మేము రోడ్డు కార్యక్రమం మొదలుపెట్టాం.

మేము జెసిబి తెప్పించుకొని మూడు గంటలు ఎండలో ఉండి పని చేయించేటప్పుడు మళ్లీ మదన్ గారు ఓ. సి.లైన ఆ స్థలము గవర్నమెంట్ కి ఇచ్చిన వెంకట్ నారాయణ ,నాగలక్ష్మి ,వసుంధర ,వెలుగు లక్ష్మి ,ఇంకా మిగిలిన వారితో తిట్టించడమే కాకుండా మమ్ములను కూడా వీళ్లకు ఏమీ పని లేదా దండోరా పని చూసుకోకుండా మమ్మల్ని సతాయించే దానికి వస్తారని మమ్ములను, ఆడవాళ్ళకైతే ఏమి పని లేదా మీరు నీట్ గా సింగారించుకుని వచ్చి సంకకు బ్యాగులు వేసుకొని వచ్చి మా కంటే ఎక్కువగా బిల్డప్ ఇస్తారు మాకంటూ డబ్బులు ఉండాలి సరిపోతుంది. మీకు ఏమున్నాయి ఇక్కడి నుంచి వెళ్ళిపోండి లేకపోతే మీకేం మర్యాదలు ఉండవని వాళ్ళు అంటుంటే సర్వేర్ వాదించకుండా ప్రభుత్వ ఉద్యోగి ఉండి కూడా వాళ్లకే సపోర్ట్ చేస్తూ నవ్వుతూ మా కమిటీ వారిని మా కమిటీ వారైనా సూరి, దొడ్డప్ప, సీఎం నరసింహులు, గోపాల్ రాములతో



పాటు ఆడవాళ్ళైనా నాగమ్మ, శాంతి ,పద్మావతి తదితరులను అనరాని మాటలు అన్నారు. అక్కడ దూరంగా నేను చెట్టు కింద ఉన్నాను పోయి వాడికి దాసుకు చెప్పండి అని చెప్పి వెళ్ళిపోయారు.


ఇప్పుడు సమాజాన్ని చదివిన వారు ,ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు మీరే చెప్పండి ఉద్యోగానికి అనర్హుడా ! కాదా! ఇక రెండవ రోజు మరలా వచ్చాడు. నేను లేను వచ్చి ఇక్కడ మీ పట్టాలేమీ లేవు సింగనమలలో శోధన పల్లి గ్రామం దగ్గర ఉండాయి అక్కడికి పోయి మీరు ఉండండి ఇక్కడ అంతా వెంకటనారాయణ వాళ్లదే స్థలమని సరిగా బౌండరీస్ కూడా చూపించకుండా వెళ్లిపోయాడు. మరి సాయంత్రం ఎమ్మార్వోమోహన్ కుమార్ గారిని కలిసి మేం చెప్పాం. మావాడు పొరపాటుగా చూపించాడు నేను మండల సర్వేయర్ పంపుతాను మీ సమస్య ఏమైనా ఉంటే తీర్చి తప్పకుండా న్యాయం చేస్తామని చెప్పడంతో మేము ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తిరిగి వచ్చాము.అనంతపురం రూరల్ సర్వేర్ మదన్ దళితుల పైన చిన్న పెద్ద లేకుండ మాట్లాడం సరిఅయినా పద్ధతి మార్చుకోవాలని లేనిచో నీ పైన జిల్లా కలెక్టర్ గారికి కంప్లైంట్ ద్వారా ని పైన చర్యలు తీసుకోవాలని పత్రిక ముంకంగా తెలిపారు.

## మదన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఐ ఆసుపత్రిలో ఉచిత కంటి అద్దాలు పంపిణీ

అనంతపురం, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)
అనంతపురం జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని జర్నలిస్టులు కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల కాలంలో అనేకమంది జర్నలిస్టులు అనారోగ్యంతో మృతి చెందారని అందుకే జర్నలిస్టులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్ణయించిందని అందుకోసం అనంతపురం జిల్లా నుంచి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి అన్నారు
రాబోవు రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తామని జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామనివర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని నిర్లక్ష్యంగా ఉండకూడదని అని ప్రమాదకరమని జర్నలిస్టుల సంక్షేమము, అభివృద్ధి, ఆరోగ్యమే లక్ష్యంగా రాబోవు రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మరింతగా పనిచేస్తుందని జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ముందుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి కృషి చేస్తామని అన్నారు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల కు రెండో విడత ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం ముగింపు సమావేశం మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు మంగళవారం ఉదయంజరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొని జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పూర్తి చేసామని అనంతరం జర్నలిస్టులకు రెండు విడతలుగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీనూటా ఇరువై మంది జర్నలిస్టులకు పంపిణీ చేస్తున్నామని మచ్చ రామలింగారెడ్డి అన్నారుఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా



అనంతపురం జిల్లాలో ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణా సహకారంతో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకి మొట్టమొదటిసారిగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించామని ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ రెండు విడతలుగా చేశామని ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా ఈ వారం నిర్వహిస్తామనిపెద్ద ఎత్తున జర్నలిస్టులు, కుటుంబాలు ఉపయోగించుకున్నారని వారికి అభినందిస్తున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు రెండు రోజులపాటు జరిగిన ఉచిత కంటి శిబిరంలో పరీక్షలు అనంతరం జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు రెండో విడతలో కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని మూడో విడతలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి వివరించారు

డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం మా హాస్పిటల్ లో నిర్వహించడం అభినందనీయమని ఎందుకోసం కృషి చేసిన రవికాంత్ రమణగారికి రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకి రెండు రోజులపాటు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించామని కంటికి సంబంధించిన డ్రాప్స్ ఇతర మందులు అన్ని ఉచితంగా ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాము చంద్ర చారి మారుతి షాకీర్ బాలు కుల్లాయి స్వామి సాయి నాని రఘు వెంకట్ శంకర్ శ్రీనివాసులు విజయ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు రెండో రోజు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు లకు ఉచిత అద్దాలను పంపిణీ చేశారు

## .అనంతపురం అర్బన్‌లో భూదందా ఆరోపణలు -- బాధితుడు న్యాయం కోరుతూ ఆవేదన.



అనంతపురం, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ పరిధిలోని ఎర్రనల కొట్టాల కాలనీలో భూదందా ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక నివాసి వడ్డే సూరి తన స్థలంపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా జోక్యం చేసుకుంటూ ఇబ్బందులకు గురిచేస-్తున్నారని ఆరోపించారు.

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, కాలనీలోని కొంతమంది ప్రభావవంతులు మరియు రాజకీయంగా సంబంధం ఉన్న వ్యక్తులు తన స్థలంపై హక్కు లేదని చెబుతూ ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఘటన వల్ల తన కుటుంబం తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సరైన పరిష్కారం లభించలేదని వడ్డే సూరి తెలిపారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ షరీఫ్ ను కలసి అర్జీ సమర్పించి, తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశా-రు.

ఈ సందర్భంగా వెంటనేయం. యల్. సి. షరీఫ్ బాధ్యతుడు వడ్డె సూరికి హామీ ఇస్తూ నేను అనంతపురం అర్బన్ యం. యల్. ఏ. దగ్గుపాటి కీ మీకు న్యాయ విచారణ జరిపించి, తన స్థలంపై జరుగుతున్న అక్రమ జోక్యాన్ని నిలిపివేయాలని కోరారు. బాధితునికి న్యాయం చేయాలని స్థానిక ప్రజలు మరియు సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి.

ఇలాంటి భూదందా ఘటనలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## బత్తలపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన... అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాన ఐపీఎస్




పుట్టపర్తి, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

బత్తలపల్లి పోలీస్ స్టేషన్ ను అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాన ఐపీఎస్ మంగళవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు.

పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.

డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు.

ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు.

విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు.

బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమశీ గురించి, వారి సమస్యలను ఆరా తీశారు.

అనంతరం బత్తలపల్లి హైవే ను పరిశీలించాలి.

రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాలను పై వాహనదారులకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలియజేశారు.

అడిషనల్ ఎస్పీ తో పాటు , సి ఐ ప్రభాకర్ , ఎస్ఐ సోమశేఖర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, నాణ్యత పెంచడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఓడీసీ తహసీల్దార్ కార్యాలయం లో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సేవలపై కలెక్టర్ గారు కీలక ఆదేశాలు జారీ చేయడం జరిగింది.సచివాలయ సేవల నాణ్యతను మరింత పెంచాలని ఎంపిడిఓలకు సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా, వేగంగా అందేలా చూడాలని ఆదేశించారు. జలధార-జలహారతి నీటిపారుదల శాఖ ఏఈ తో మాట్లాడి 'జలధార-జలహారతి' కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా చెరువుల ఫీడర్ ఛానెల్స్, బౌండరీ ట్రెంచెస్ మరియు జంగిల్ క్లియరెన్స్ పనుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఓడీసీ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు స్వామివారి కల్యాణం





యాడికి, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ భద్రావతీ సమేత భావన రుషీశ్వర స్వామివారి కల్యాణోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పద్మశాలీయులకు అత్యంత పవిత్రమైన ఈ ఉత్సవాలను ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మహాగణపతి పూజతో కార్యక్రమాలు ఆరంభమై, ప్రత్యేక హోమాలు అనంతరం స్వామివారికి బిందెలతో జలాభిషేకం (బిందెసేవ) ఘనంగా నిర్వహించారు.నేడు స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కల్యాణ మహోత్సవానికి గ్రామ పెద్దలు, పద్మశాలీయ వంశస్థులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జానపాటి గురుమూర్తి, ఉపాధ్యక్షుడు కాల్వ శ్రీనివాసులు, కార్యదర్శి లింగంపల్లి నాగరంగయ్య, ట్రెజరర్ కుంటుమల్ల కృష్ణరంగ ఫణిబాబు, జాయింట్ సెక్రెటరీ పోకూరి జయప్రసాద్ (చిట్టి), యాడికి బిజెపి మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్, తదితర ఆలయ కమిటీ సభ్యులతో పాటు పద్మశాలీయ వంశస్థులు పాల్గొన్నారు.

## రైతుకి సేవా కేంద్రం సిబ్బందికి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం



కూడేరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బందికి మరియు మండల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇందులో ప్రధానంగా ఈ సంవత్సరము ఏర్పడే ఎల్ నినో ప్రభావం వల్ల రాబోవు ప్రతి కూల వాతావరణ పరిస్థితులు మరియు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి పిఎండిఎస్ హాఫ్ మూన్ మోడల్ ఫార్మింగ్ గురించి ఏపీ సీ ఎన్ ఎఫ్.. ఎల్ 1 సిబ్బంది అయిన వన్నురప్ప, కుళ్ళాయప్ప వివరించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రధానంగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. తర్వాత

ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం-అనంతపురం నుంచి విచ్చేసిన వ్యవసాయ అధికారి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజన్లో ఎరువుల సమతుల్యతను పాటించడానికి సూటి ఎరువులు మాత్రమే వాడాలని , కాంప్లెక్స్ ఎరువుల వినియోగం తగ్గించాలని సూచించారు.

తదుపరి కార్యక్రమంలో భాగంగా ముద్దలాపురం గ్రామంలో రైతు శ్రీ దేవేంద్ర పొలంలో ఏర్పాటుచేసిన ఏటీఎం మోడలు మరియు ఏ గ్రేడ్ మోడల్ ను సిబ్బంది అందరూ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ శుభకర్, ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది ఎల్ 1 వన్నురప్ప, కుల్లాయప్ప, ఎల్ 2ఁ ఎల్ 3 సిబ్బంది , వ్యవసాయ విస్తరణ అధికారులు దిలీప్, రాఘవేంద్ర, కూడేరు మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో జగద్గురు శంకరాచార్య జయంతి



ఆత్మకూరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం జగద్గురు ఆదిశంకరాచార్య జయంతిని వైభవంగా నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహంతో పాటు పల్లకి సేవ సందర్భంగా శంకరాచార్య చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సంధ-ర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించి అలంకరణ చేశారు. ఆకుపూజ అర్చన అనంతరం మహానైవేద్యం సమర్పించారు. తదుపరి మహామంగళహారతి ఇచ్చారు. భక్తుల వ్యక్తిగత సౌకర్యార్థం రాహు కాలం పూజలో భాగంగా కుజదోష, కాలసర్పదోష, సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి అభిషేకం, హోమము కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ ఈ. ఓ, బాబు, ఆలయ ఛైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సమితి వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కేజీబీవీ సంస్కృతి కార్యక్రమాలు పర్యవేక్షించిన ప్రధానోపాధ్యాయులు






ఆత్మకూరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని కేజీబీవీ పా-ఠశాల నందు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు కేజీబీవీలో విద్య మరియు ఆట, పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థినిల యొక్క నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ఉత్సాహపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలోని సాంస్కృతి కార్యక్రమం నిర్వహిస్తోంది. అయితే మండల విద్యాధికారి మరియు మండల పరిధిలోని ఆ గ్రామల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంగళవారం రోజున మండల కేంద్రంలోని కేజీబీవీ నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి-2 ఎం. రామాంజనేయులు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, ఎస్ ఏ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ముట్టాల, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కూడేరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను సోమవారం రోజున కూడేరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి కలగళ్ల రోడ్డు ఎదురుగా ఉన్నటువంటి పార్టీ జెండా కట్ట వద్ద జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఆదోని మేక వంక ఆక్రమణలపై ఆగ్రహం అక్రమ సిమెంట్ కాలువ తొలగించాలని డిమాండ్



ఆదోని, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఆదోని నుంచి ఆలూరు రోడ్డులోని నూతన బైపాస్ సమీపంలో మేక వంకను కుదించి చట్టవిరుద్ధంగా నిర్మించిన సిమెంట్ కాలువను వెంటనే తొలగించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎ. నూర్ అహ్మద్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు తనకు అందిన సమాచారంతో ఆయన సంబంధిత వంక ఆక్రమణ స్థలాన్ని పరిశీలించారు.వంకలను కుదిస్తూ, ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్)ను ధ్వంసం చేసి చిన్నచిన్న కాలువలు నిర్మించడం వల్ల బ్యాక్‌వాటర్ ప్రభావంతో ఆదోని పట్టణం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థాయిలో వంకలు ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే మేక వంకపై సమగ్ర సర్వే నిర్వహించి, అన్ని ఆక్రమణలను తొలగించి, ఎఫ్‌టీఎల్ మేరకు వంకను పునరుద్ధరించి రక్షించాలని కోరారు. లేని పక్షంలో ఆదోని వంకల సంరక్షణ కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఎ. నూర్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి

## నేడు కూడేరులో ఘనంగా యువనేత ప్రణయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



కూడేరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసిపి సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి తనయుడు రాష్ట్ర వైసిపి జోనల్ ప్రెసిడెంట్ యువనేత ప్రణయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం రోజున కూడేరు మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఉదయం 9:00 నిర్వహించినన్నట్లు తెలిపారు .కావున ప్రతి ఒక్కరు వైసిపి నాయకులు హాజరు అయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి

## రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కి ఘన స్వాగతం స్వాగతం, పలికిన ఆచారి సూర్యనారాయణ



ఆత్మకూరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా. విశ్వబ్రాహ్మణ సంఘీయులు మరియు రాప్తాడు నియోజకవర్గం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆచార సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ. మరియు అభివృద్ధి. కార్పొరేషన్ చైర్ పర్సన్. మరియు డైరెక్టర్లకు జిల్లా కేంద్రంలోని శ్రీ విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపం,శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, పాతురు,రాణి నగర్ అనంతపురం నందు సోమవారం రోజున ఏర్పాటు చేసిన అభినందన సభ నందు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ. మరియు అభివృద్ధి. కార్పొరేషన్ చైర్ పర్సన్. మరియు డైరెక్టర్లకు మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివ-ర్యులు మరియు స్థానిక పార్లమెంటు సభ్యులు వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ నాయకులు డైరెక్టర్స్ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి భారీగా విశ్వబ్రాహ్మణ సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయడం జరిగింది


## మాజీ మంత్రి జవహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వరికూటి కుళ్లాయప్ప



అనంత ,ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతితభవనం లో మంగళవారం రోజున మాజీ మంత్రివర్యులు రాష్ట్ర ఎస్సీ కమిషనర్ జవహర్ ను బుక్కరాయసముద్రం పంచాయతీ గాంధీనగర్ కాలనీకి చెందిన టిడిపి ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వరి కూటి కుళ్లాయప్ప మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. ఎస్సీ కుటుంబాలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాల ను త్వర లోనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చూడాలని వినత పత్రాన్ని అందజేశారు

## వెలుగు (డి ఆర్ డి ఏ) కార్యాలయంలో వివో లీడర్లకు శిక్షణ కార్యక్రమం




కూడేరు, ఏప్రిల్ 21 (అనంత ప్రభ)

రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల యొక్క అభివృద్ధి మరియు స్వయం సహాయక సంఘాల యొక్క పురోగతికి వెలుగు (డిఆర్డిఏ) ద్వారా ఆధునిక సాంకేతిక కంప్యూటర్ పరిజ్ఞానం పై మహిళ సంఘాలకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళా సంఘాల సాధికారత దిశగా ఎలా అడుగులు వేయాలి, సంఘాలను ఏ విధంగా నడుపుకుంటే మహిళల సంఘాల యొక్క ప్రగతిని ఎలా సాధించుకోగలం అనే వివిధ అంశాలపై ప్రభుత్వం దృశ్య శ్రావణ పరికరాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కూడేరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు ఏపిఎం ఫిలిప్స్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వివో లీడర్లతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అవగాహన కల్పిస్తున్నారు.









# సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..

కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..


ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.

దాల్చిన చెక్క కాఫీ..

దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.



ఐస్డ్ కాఫీ..

మీరు ఇంట్లోనే ట్రై చేసే ఈజీ కాఫీల్లో ఇది ఒకటి. ఓ గ్లాస్ తీసుకుని అందులో కొద్దిగా ఐస్, నీరు కలపండి. దీనిలో నురుగు రావడానికి మరోగా గ్లాస్ అటు ఇటు తిప్పండి. చివరగా ఇందులో లో ఫ్యాట్ బాదం మిల్క్, ఏదైనా స్వీటనర్‌ని కొద్దిగా కలిపి ఆస్వాదించడమే.

మిల్క్ ఐస్డ్ లాటే..

ఐస్డ్ లాటే అనేది బెస్ట్ సమ్మర్ ఎస్ప్రెస్సో డ్రింక్. ఇది లో ఫ్యాట్ మిల్క్, స్ట్రాంగ్ ఎస్ప్రెస్సో కాంబినేషన్. ఇది ఐస్, లో ఫ్యాట్ మిల్క్ కాంబినేషన్. ఇందుకోసం మీకు మీరు లో ఫ్యాట్ మిల్క్‌లో కొద్దిగా ఐస్ వేసి దాని పై దానిని రెండు గ్లాసులతో అటు ఇటుగా అంటూ నురగ వచ్చేలా చేయండి. దీనిలో కొద్దిగా ఎస్ప్రెస్సో షాట్స్ వేసుకోవచ్చు. దీనిపై మీరు వెనీలా, కారమెల్, హాజల్ నట్ కూడా వేసుకుని ఆస్వాదించడమే. ఇలా ఇంట్లోనే ఈ కాఫీలను తయారు చేసి హాట్ సమ్మర్‌ని కూల్‌గా మార్చేసుకోండి.

లెమన్ కాఫీ..

ఇప్పుడు కప్పు తాజాగా తయారు చేసిన కాఫీకి కొద్దిగా నిమ్మరసం, దాల్చిన చెక్క పొడి కలపండి. ఈ మూడింటి కాంబినేషన్ మెటబాలిజంని ఇంప్రూవ్ చేసి ట్యాక్సిన్స్ బయటికి పంపించి బరువు తగ్గేలా చేస్తుంది.

# ఇంట్లోనే ఈ వర్కౌట్స్ చేస్తే ఈజీగా బరువు తగ్గుతారు..



వర్కౌట్ చేయడం అంటే జిమ్‌కి వెళ్ళాలి. టైమ్ స్పెండ్ చేయాలి. ఆ టైమ్‌కే వెళ్ళాలని బాధపడతారు కొంతమంది. అలా కాకుండా హాయిగా ఇంట్లోనే మీకు వీలున్న టైమ్‌లో వర్కౌట్ చేస్తే బావుంటుంది. ఫిట్‌నెస్ గోల్ రీచ్ అయినట్లే.. ఇవి చేయడం వల్ల బరువు కూడా తగ్గుతారంటే.. ఎగిరి గంతేయరు. మరి అలాంటి వర్కౌట్స్ ఏంటి? బరువు తగ్గేందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం.

**బరువు తగ్గించే వర్కౌట్స్..**

కొన్ని వర్కౌట్స్ ఇంట్లోనే చేయొచ్చు. వీటి వల్ల బరువు తగ్గుతారు. అందులో స్క్వాట్స్, లంజ్, పుష, పుల్ ఇలా చాలా ఉన్నాయి. ఇందులో చాలా వరకూ కూడా ఎలాంటి ఎక్విప్‌మెంట్స్ లేకుండానే చేయొచ్చు. వీటితో బరువు తగ్గొచ్చు. వీటితో పాటు కొద్దిగా వాకింగ్. గార్డెనింగ్, పోషకాహారం తినడం వంటివి చేయడం వల్ల త్వరగా తగ్గుతారు.

**స్క్వాట్స్..**

స్క్వాట్స్ చేయడం వల్ల కాళ్ళు, తొడ భాగంలోని కొవ్వు తగ్గుతుంది. తుంటి, మోకాళ్ళను ఒకేసారి కిందకి వంచడం ద్వారా చాలా వరకూ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇందులోనూ క్వాడ్రిస్ప్స్, హామ్ స్ట్రింగ్స్, గ్లుట్స్, అడిక్టర్స్, కోర్ అనే వేరియేషన్స్ ఉంటాయి. కిందకి బాడీని వంచి నిలబడడం వల్ల పొజిషన్ మెరుగ్గా మారి మంచి రిజల్ట్ ఉంటుంది.

**హింగ్..**

కల్ట్.ఫిట్ ఫిట్‌నెస్ ట్రైనర్ స్ఫూర్తి ప్రకారం.. ఈ వర్కౌట్ చేయడం వల్ల తొడలను ముందుకు వంచి మోకాళ్ళని గట్టిగా ఉంచుతాం. దీని వల్ల మీ గ్లూట్స్, హామ్ స్ట్రింక్, కోర్ ఇన్వాల్వ్ అవుతుంది. దీని వల్ల ఆ భాగంలోని కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అది విధంగా వంగడం వల్ల మీ నడుము నొప్పులు వంటివి కూడా తగ్గుతాయి.

**లంజెస్..**

ఇవి స్క్వాట్స్, బెండ్‌లను కలిపి చేసే వర్కౌట్. దీనిని చేయడం వల్ల కాళ్ళ కండరాలు నిమగ్నమవుతాయి. ఈ వర్కౌట్ చేయడానికి తక్కువ బలం అవసరం. దీనిని చేయడం వల్ల మెట్లు ఎక్కడ, పై భాగాల్లో నడవడం వంటి పనులను ఈజీగా చేసుకోవచ్చు. ముఖ్యంగా, ఓ కాలుతో ముందుకి స్ట్రెచ్ చేయడం, తొడ భూమికి సమాంతరంగా ఉండే వరకూ స్ట్రెచ్ చేయడం వంటివి ఉంటాయి.

# వెన్న ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉండాలంటే ఇలా చేయండి..

వెన్నని మనం చాలా వంటల్లో వాడతాం. టిఫిన్స్, క్రీస్, టాపింగ్.. ఇలా వెన్నని రకరకాలుగా వాడతాం. ఇలాంటి వెన్న ఫ్రెష్‌గా ఉంటనే రుచిగా ఉంటుంది. అలా కాకుండా అది రుచిగా ఉండదు. అలా కాకుండా ఉండాలంటే మీరు దానిని సరిగ్గా స్టోర్ చేసుకోవాలి. అందుకోసం ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

ఫ్రిజ్‌లో పెట్టడం..

ఈ టిప్ మాకు తెలియదా అనుకోకండి. చాలా మంది దీనిని బయటే స్టోర్ చేస్తారు. అలా చేసినప్పుడు ఆక్సిడైజ్డ్ అవుతుంది. దీంతో రుచి, ఆకృతి, రంగు మారుతుంది. దీంతో వెన్న పాడవుతుంది.

నిజానికి ఇతర డెయిరీ ప్రొడక్ట్స్‌లా కాకుండా వెన్నలో ఎక్కువ కొవ్వు పదార్థం, తక్కువగా నీటి కంటెంట్ ఉంటుంది. దీంతో బ్యాక్టీరియా అంతగా పెరగదు.

బయట స్టోర్ చేయాలనుకుంటే..

ఫ్రిజ్‌లో పెడితే కాస్తా గట్టిగా మారుతుందనకుంటే మొత్తం వెన్నని ఫ్రిజ్‌లో పెట్టి మీకు అవసరమైనంత పరిమాణంలో మాత్రమే వెన్నని తీసుకుని బయట పెట్టండి. అది అయిపోయాక మళ్ళీ కొద్దిగా బయటికి తీయండి.

ఎండ తగలకుండా..

అదే విధంగా, వెన్నని ఎండ తగలకుండా చూసుకోండి. సాల్టెడ్ వెన్నని త్వరగా వాడుకోవడం కోసం రూమ్ టెంపరేచర్‌లో ఉంచితే ఎండ తగలకుండా చూసుకోండి. దీని వల్ల వెన్నలో బ్యాక్టీరియా పెరగదు. అదే విధంగా,వెన్న త్వరగా కరిగిపోతుంది. కాబట్టి దీనిని స్టౌకి కూడా దూరంగా ఉంచండి.

కంటెయినర్స్..

అదే విధంగా.. వెన్నని అల్యూమినియం ఫాయిల్‌తో చుడతారు. ఇలా చేయొద్దు. ఇలా చేస్తే త్వరగా ఆక్సీకరణ చెందుతుంది. దీనిని గాలి చొరబడని కంటెయినర్‌లో ఉంచండి. దీని వల్ల వెన్నని సరిగ్గా స్టోర్ చేసుకోవచ్చు.



బటర్ పేపర్..

చాలా వరకూ వెన్న కొనేటపుడు బటర్ పేపర్‌లో వస్తుంది. దీనిని అలానే ఉంచండి. దీని వల్ల వెన్న రుచి అలానే ఉంటుంది.

ఒకవేళ ఇంట్లోనే చేస్తే దానిని మీరు ఫ్రిజ్‌లో పెట్టి గట్టిగా మారాక బటర్ పేపర్‌లో చుట్టూ స్టోర్ చేయండి. ఇలా కూడా బటర్‌ని స్టోర్ చేయొచ్చు.

ఇది మరువొద్దు..

అదే విధంగా, వెన్నని ఎక్కువ రోజులు స్టోర్ చేయాలంటే మాత్రం కచ్చితంగా ఫ్రిజ్‌లోనే స్టోర్ చేయాలి. అప్పుడే సంవత్సరం వరకూ తాజాగా ఉంటుంది. ఈ విషయాన్ని అస్సలు మరువొద్దు.

మిక్సర్లో గ్రౌండింగ్ సామర్థ్యం బ్లేడ్ల మీదే ఆధారపడి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, నాణ్యత ఉన్న బ్లేడ్స్ సెలెక్ట్ చేసుకోండి. బ్లేడ్స్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసినవి అయితే మంచిది. వాటి అంచులు పదునుగా ఉండాలి. అంతేకాకుండా, మిక్సర్ కింద.. రబ్బరైజ్ చేశారో లేదో టెస్ట్ చేసుకోండి, దాని కారణంగా అది జారిపోదు.

# పసుపుతో ఇలా చేస్తే నల్లని పెదాలు ఎర్రగా మారతాయి..



వారానికి ఒకటి, రెండు సార్లు ఫిజికల్ ఎక్స్‌ఫోలియేటర్ వాడడం.
రోజు బయటికి వెళ్ళే ముందు మీ పెదాలపై సన్‌స్క్రీన్ రాయడం.
పొగత్రాగే అలవాటు ఉంటే దానిని దూరం చేసుకోవాలి. దీని వల్ల పెదాలు నల్లగా మారతాయి.
అదే విధంగా, పెదాలను కొరకడం, నొక్కడం వంటివి చేయొద్దు. దీని వల్ల హైపర్ పిగ్మంటేషన్ వంటి సమస్య వస్తుంది.

**ఇంటి చిట్కాలు..**

అలానే పిగ్మంటెడ్ లిప్స్ సమస్యకి ఇంటి చిట్కాలు కూడా చెక్ పెడతాయి. అందుకోసం.. రాత్రి పడుకునే ముందు నిమ్మకాయని కట్ చేసి జ్యూస్‌ని పెదాలనపై నిదానంగా అప్లై చేయండి. మరుసటి రోజు ఉదయం, మీ పెదాలను చల్లని నీటితో కడగాలి. దీనిని రెగ్యులర్‌గా చేస్తే 30 రోజుల్లో సమస్య తగ్గుతుంది.

నిమ్మతో పాటు చక్కెర..



అదే విధంగా నిమ్మచెక్కని చక్కెరలో అది కొద్ది మీ పెదాలను స్క్రబ్ చేయండి. కాసేపటి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.

నిమ్మలోని బ్లీచింగ్ ఏజెంట్ నలుపుదనాన్ని దూరం చేస్తుంది. దీని వల్ల పెదాలు చక్కగా కనిపిస్తాయి. అయితే చక్కెర గరుకుదనం పెదాలకి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. గట్టిగా రుద్దకూడదని గుర్తుపెట్టుకోండి.

గ్లిజరిన్‌తో..




అదే విధంగా.. ఒకటిన్నర టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ గ్లిజరిన్ మూడింటిని బాగా కలిపి పెదాలపై రుద్ది.. మరుసటి రోజు మీ పెదాలను నీటితో క్లీన్ చేయండి.

పసుపు..

పసుపు కూడా నల్లని పెద్దాలను ఎర్రగా మారేలా చేస్తుంది. ఇందుకోసం..


2 స్పూన్ పాలు..పసుపు..

రెండింటిని కలిపి పేస్ట్‌లా చేయండి. దీంతో పెదాలపై రుద్దండి. ప్యాక్ ఆరిపోయాక చల్లని నీటితో కడిగి మాయిశ్చరైజర్ అప్లై చేయండి.

కొబ్బరి నూనె..

కొబ్బరినూనెని మాయిశ్చరైజర్‌లా వాడొచ్చు. దీనిని పగటిపూట, రాత్రుళ్ళు కూడా పెదాలపై రాయొచ్చు.

రోజ్ వాటర్..



ఆరు చుక్కల తేనెకు రెండు చుక్కల రోజ్ వాటర్ కలపండి. ఈ మిశ్రమాన్ని పెదాలకు రోజుకి మూడు నుంచి నాలుగా సార్లు అప్లై చేయండి. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే బెస్ట్ రిజల్ట్ ఉంటుంది.

డాక్టర్‌ని సంప్రదించడం..


ఇవన్నీ చేశాక కూడా సమస్య పరిష్కారం కాకపోతే మీ ఫ్యామిలీ డాక్టర్‌ని కలవండి. మిమ్మల్ని పరిక్షించాక వారు మీకు తగిన ట్రీట్‌మెంట్‌ని సూచిస్తారు.

AP 4PG 22 - 4- 2026 WEDNESDAYqxp_Layout 1 22-04-2026 05:19 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర‌ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస‌్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com